# పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యంపై ముట్టడి



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ

# అమరవీరులు

**2011 మే–2016 జులై మధ్యకాలంలో వామపక్ష సంఘటనకు చెందిన 183 మంది కామ్రేడ్స్ హత్యగావించబడ్డారు. 2016 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానూ, ఆ తరువాతికాలంలో 9 మంది కామ్రేడ్స్‌ని పొట్టన పెట్టుకున్నారు. అందులో ముగ్గురు పోలింగ్ ఏజెంట్లుగా పనిచేశారన్న ఒకే ఒక్క కారణంతో హత్యగావించబడ్డారు.**



ముర్షీదాబాద్‌జిల్లా డోమ్‌కోల్ పోలింగ్ బూత్ నెంబర్ 173 (సిర్పారా)తో సిపిఐ(ఎం) ఎన్నికల ఏజెంటుగా పనిచేస్తున్న తౌహిదుల్ ఇస్లాం (35)మీద 2016 ఏప్రిల్ 21న బాంబుదాడి చేశారు. తప్పించుకు పారిపోతున్న ఇస్లాంను తృణమూల్ గూండాలు వెంటాడి వేటాడి పట్టుకొని కత్తులతో పొడిచి చంపారు. పట్టపగలు, నడిరోడ్డుమీద అటు పోలీసులు, ఇటు ర్యాపిడ్ యాక్షన్ పోల్స్ అధికారుల కళ్ళముందరే ఈ హత్య జరిగింది.



**2016 మే 23న నన్నూర్‌కు చెందిన వ్యవసాయ కార్మికుడు, సిపిఐ(ఎం) కార్యకర్త అయిన ఖోఖన్ షేక్‌ను తృణమూల్ గూండాలు హత్య గావించారు.**

సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం

# ఫాసిస్టు హింసాకాండని ప్రేరేపించింది తృణమూల్ కాంగ్రెస్ అగ్ర నాయకత్వమే

"అంగుళం అంగుళం చొప్పున వాళ్ళకి మేమేంటో రుచి చూపిస్తాం." ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రతిపక్షాన్ని ఉద్దేశించి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు.

అధినేత్రి బాణీలో అనుంగు నాయకులు

"ఎన్నికల్లో విజయం సాధించాక మేమేం రవీంద్రుడి సంగీతం వినిపించం. సిపిఐ(ఎం)కు డప్పుల దరువు వినిపిస్తాం ఈసారి" – **శుచేందు అధికారి, తృణమూల్ మంత్రి**

"ముందీ ఎన్నికలు గెలవనీయండి తరువాత మీకు చాలా వినిపిస్తాం" **అనుబ్రత మండిల్.** బీర్భం తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు. ఇతని మీద అనేక హత్యా నేరాలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ ఇతని మీద నిఘాపెట్టింది.

"ఎన్నికలయ్యాక అధికారంలో మేమే ఉంటాం. సిపిఐ(ఎం)కి మా తడాఖా ఏమిటో అప్పుడు చూపిస్తాం", – **అభిషేక్ బెనర్జీ.** మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ పార్లమెంట్ సభ్యుడు.



**ఉత్తర 24 పరగణాల జిల్లా, బొంగా మండలం, చౌబేరియా గ్రామానికి చెందిన కమల్ బాగ్జి అనే వ్యవసాయ కార్మికుడిని తృణమూల్ గూండాలు 2016 ఏప్రిల్ 16న హత్య కావించారు.**

సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం

సిపిఐ(ఎం) పోలింగ్ ఏజెంట్‌గా పనిచేసిన ఖీరామ్‌దాల్, అతని తండ్రి షేక్ ఫజల్ హక్ (55)లను 2016 ఏప్రిల్ 21న తృణమూల్ గూండాలు హత్యచేశారు. బర్ధమాన్ జిల్లాలోని ఖండఘోష్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోలింగ్ ఏజెంట్‌గా విధులు ముగించుకొని వస్తుండగా తృణమూల్ అభ్యర్థి సమక్షంలోనే వీరిరువురి మీదా బాంబులతో దాడిచేసి గొడ్డళ్ళతో, కత్తులతో నరికి చంపారు.



# అమరులైన వామపక్ష కార్యకర్తలు

## మే14 - 2011 - జూలై-2016 మధ్య

| | | | | |
|---|---|---|---|---|
| 1. | మే14-2011 | జితిన్ నాన్దీ (57) | పాశ్చిమం మెడినాపూర్ | సిపిఐ(ఎం) |
| 2. | మే 14-2011 | పూర్ణిమ గోరియా (56, మ) | భర్దమాన్ | సిపిఐ(ఎం) |
| 3. | మే 15-2011 | అజిత్ లోహర్ (56) | బంకురా | సిపిఐ(ఎం) |
| 4. | మే 17-2011 | దిబా రాణి మోండోల్ (20, మ) | ముషీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 5. | మే 18-2011 | రాంప్రబేష్ రాయ్ (45) | భర్దమాన్ | సిపిఐ(ఎం) |
| 6. | మే 18-2011 | ముంద్రకళా రాయ్ (మ) | భర్దమాన్ | సిపిఐ(ఎం) |
| 7. | మే 19-2011 | దహీరుద్దీన్ (40) | ఉత్తర్ దినాజీపూర్ | సిపిఐ(ఎం) |
| 8. | మే 20-2011 | మోహ్మద్ ఖోదర్కా (66) | భీర్‌బుమ్ | సిపిఐ(ఎం) |
| 9. | మే 22-2011 | అమల్ సమాధార్ (54) | దక్షిణ 24 పార్గనా | సిపిఐ(ఎం) |
| 10. | మే 23-2011 | మహబుల్ సేక్ (55) | ముషీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 11. | మే 23-2011 | నాటాబార్ సేక్ (19) | ముషీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 12. | మే 28-2011 | ఎస్‌కె.సాహాదత్ (26) | హూగ్లీ | సిపిఐ(ఎం) |
| 13. | మే 29-2011 | సుదేబ్ బర్మన్ (38) | దక్షిణ్ దినాజిపూర్ | సిపిఐ(ఎం) |
| 14. | జూన్ 2-2011 | రబి సాహు (25) | పశ్చిమ్ మెదినాపూర్ | సిపిఐ(ఎం) |
| 15. | జూన్ 10-2011 | లక్ష్మీకాంత సర్దార్ (55) | పశ్చిమ్ మెదినాపూర్ | సిపిఐ(ఎం) |
| 16. | జూన్ 11-2011 | అలోక్ బియోరా (46) | బంకురా | సిపిఐ(ఎం) |
| 17. | జూన్ 14-2011 | భాబేష్ సాబర్ (25) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 18. | జూన్ 22-2011 | నరేన్ గయాన్ (65) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 19. | జూన్ 25-2011 | సీతారాం కుందు (40) | బంకురా | సిపిఐ(ఎం) |
| 20. | జూన్ 25-2011 | జాదూనాథ్ మోండల్ (75) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 21. | జూన్ 29-2011 | జాకిర్ హుస్సేన్ (40) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 22. | జూలై 4-2011 | జుల్ఫాక్ షేక్ (35) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 23. | జూలై 4-2011 | సనత్ సాహూ (62) | హౌరా | సిపిఐ(ఎం) |
| 24. | జూలై 5-2011 | నిర్గున్ దూబే (45) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 25. | జూలై 12-2011 | సంసేర్ అలామ్ (52) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |

సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం

| | | | | |
|---|---|---|---|---|
| 26. | జూలై 14-2011 | ఫిరోజ్ అక్తర్ (58) | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 27. | జూలై 17-2011 | ఉత్పల్ బగ్దీ (30) | బంకురా | సిపిఐ(ఎం) |
| 28. | జూలై 28-2011 | మోగియా ముండా (28) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 29. | జూలై 28-2011 | నసీరుద్దీన్ ముల్లా (35) | దక్షిణ 24 పరగణ | ఆర్ఎస్పి |
| 30. | జూలై 31-2011 | రాజ్‌కుమార్ జాదవ్ (55) | డార్జిలింగ్ | సిపిఐ(ఎం) |
| 31. | ఆగస్టు 27-2011 | భీమ్‌రాజ్ తివారి (22) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 32. | ఆగస్టు 27-2011 | నారాయణ్ దాస్ (35) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 33. | సెప్టెంబర్ 1-2011 | షేక్ జియా (42) | బిర్‌భూమ్ | సిపిఐ(ఎం) |
| 34. | సెప్టెంబర్ 4-2011 | కృష్ణగోపాల్ ఘోష్ | నోయిడా | సిపిఐ(ఎం) |
| 35. | సెప్టెంబర్ 4-2011 | ముబారక్ షేక్ (42) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 36. | సెప్టెంబర్ 5-2011 | సునీల్ ముఖ్జా (38) | పశ్చిమ మిడ్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 37. | సెప్టెంబర్ 10-2011 | స్వపన్ స్వార్ (37) | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 38. | సెప్టెంబర్ 11-2011 | ప్రదీప్ ప్రామాణిక్ (55) | పూర్బ మిడ్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 39. | సెప్టెంబర్ 20-2011 | బిల్తు షేక్ (28) | ముషీరాబాద్ | సిపిఐ(ఎం) |
| 40. | సెప్టెంబర్ 29-2011 | సునీల్ హేంబ్రమ్ | బిర్భూమ్ | సిపిఐ(ఎం) |
| 41. | అక్టోబర్ 1-2011 | ప్రబీల్ హల్దర్ (34) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 42. | అక్టోబర్ 15-2011 | మెహబూబ్ మొండల్ (45) | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 43. | అక్టోబర్ 30-2011 | బలరామ్ సింగ్ (45) | బంకుర | సిపిఐ(ఎం) |
| 44. | నవంబర్ 4-2011 | మాణిక్ మండి (45) | పశ్చిమ మిడ్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 45. | నవంబర్ 12-2011 | అబుల్ కలాం మాలిక్ (42) | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 46. | నవంబర్ 15-2011 | దిలీప్ దుత్తా (63) | హౌరా | సిపిఐ(ఎం) |
| 47. | నవంబర్ 25-2011 | తరపాడ సింగ్‌బాబు (40) | పురూలియా | ఎఐఎఫ్‌బి |
| 48. | నవంబర్ 25-2011 | మెహబూల్ ఇస్లాం (21) | ముషిరీబాద్ | సిపిఐ(ఎం) |
| 49. | నవంబర్ 26-2011 | గౌతమ్ ఆలీ (46) | దక్షిణ్ దినాజ్‌పూర్ | సిపిఐ(ఎం) |
| 50. | నవంబర్ 30-2011 | తారాచంద్ మర్ము (37) | పశ్చిమ మిడ్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 51. | డిసెంబర్ 4-2011 | జైనుద్దీన్ షేక్ (45) | మాల్డా | ఆర్ఎస్పి |
| 52. | డిసెంబర్ 17-2011 | నానిగోపాల్ భూనియా (40) | పూర్వ మిడ్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 53. | డిసెంబర్ 24-2011 | యూసఫ్ షేక్ (45) | ముషీరాబాద్ | సిపిఐ(ఎం) |
| 54. | జనవరి 2-2012 | ఇజ్జాజుల్ ఇస్లాం షేక్ (40) | ముషీరాబాద్ | సిపిఐ(ఎం) |
| 55. | జనవరి 14-2012 | ఇద్రిష్ ఆలీ (42) | ఉత్తర 24 పరగణ | ఎఐఎఫ్‌బి |
| 56. | జనవరి 16-2012 | మఘాబ్ హుస్సేన్ లస్కర్ (15) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 57. | జనవరి 27-2012 | మీనితి గాయబ్ (స్త్రీ) (45) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 58. | ఫిబ్రవరి 22-2012 | ప్రదీప్ థా (57) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 59. | ఫిబ్రవరి 22-2012 | కమల్ గాయన్ (70) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 60. | మార్చి 2-2012 | సాగర్ మేట్ (30) | బిర్‌భూమ్ | సిపిఐ(ఎం) |
| 61. | మార్చి 11-2012 | బిమల్ సేనపాటి (56) | పశ్చిమ మిడ్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 62. | మార్చి 12-2012 | రాధేశ్యామ్ బార్ (65) | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 63. | ఏప్రిల్ 18-2012 | ఇజ్రల్ షేక్ (24) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 64. | మే 1-2012 | రహమాన్ ఆలీ (45) | హౌరా | సిపిఐ(ఎం) |
| 65. | మే 10-2012 | ఆర్ఫున్ ముఖర్జీ (53) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 66. | మే 10-2012 | దుర్జధన్ సమంత (55) | పశ్చిమ మిడ్నాపూర్ | సిపిఐ(ఎం) |

సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం

| | | | | |
|---|---|---|---|---|
| 67. | మే 13-2012 | అసిత్ దాస్ (60) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 68. | మే 17-2012 | లోక్‌మన్ షేక్ (45) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 69. | మే 21-2012 | మనోహర్ హల్దర్ | నోయిడా | సిపిఐ(ఎం) |
| 70. | జూన్ 27-2012 | రజ్జాక్ షేక్ (38) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 71. | జూన్ 29-2012 | జతల్ మేట్ (56) | బిర్భూమ్ | సిపిఐ(ఎం) |
| 72. | జూన్ 29-2012 | పరితోష్ బిశ్వాస్ (45) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 73. | జూన్ 29-2012 | కన్నయ్‌లాల్ బిశ్వాస్ (61) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 74. | జులై 22-2012 | అజీజుల్ షేక్ (45) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 75. | జులై 22-2012 | రాధనాథ్ సరేన్ (65) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 76. | జులై 24-2012 | ముక్తరమ్ మజ్జీ (50) | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 77. | జులై 30-2012 | సజ్జద్ షేక్ (40) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 78. | ఆగస్టు 18-2012 | లియాకత్ ముద్యా (55) | బంకుర | సిపిఐ(ఎం) |
| 79. | ఆగస్టు 24-2012 | ముబారక్ షేక్ (26) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 80. | ఆగస్టు 25-2012 | ఇచ్చా గాయన్ | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 81. | అక్టోబర్ 5-2012 | సాజెమ్ ఆలీ షేక్ (49) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 82. | అక్టోబర్ 6-2012 | అబ్దు హమీద్ (46) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 83. | అక్టోబర్ 12-2012 | చిత్తరంజన్ రక్షిత్ (52) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 84. | అక్టోబర్ 23-2012 | అజికుల్ రహమాన్ (30) | దక్షిణ దినజ్‌పూర్ | సిపిఐ(ఎం) |
| 85. | నవంబర్ 21-2012 | మతిర్ రహమాన్ పురకత్(60) | హౌరా | సిపిఐ(ఎం) |
| 86. | డిసెంబర్ 23-2012 | జితేన్ షా (40) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 87. | ఫిబ్రవరి 23-2013 | గోపాల్ మకల్ (55) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 88. | మార్చి 8-2013 | రాబిన్‌దాస్ (36) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 89. | మార్చి 16-2013 | సిద్దేశ్వర్ మాల్ (32) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 90. | మార్చి 22-2013 | అర్జున్ ఘోష్ | మాల్దా | సిపిఐ(ఎం) |
| 91. | మార్చి 22-2013 | పర్బత్ ఘోష్ | మాల్దా | సిపిఐ(ఎం) |
| 92. | మార్చి 24-2013 | జహంగీర్ ముస్త్రీ (40) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 93. | ఏప్రిల్ 2-2013 | సుదీప్తగుప్తా (23) (ఎస్ఎఫ్ఐ స్టేట్‌కమిటీ సభ్యులు) | కలకత్తా | సిపిఐ(ఎం) |
| 94. | జూన్ 3-2013 | గోలమ్ ముస్తఫ | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 95. | జూన్ 7-2013 | సుభాష్ మొండల్ (55) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 96. | జూన్ 9-2013 | దిలీప్ సర్కార్ | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 97. | జూన్ 9-2013 | మదిన్ సరేన్ (48) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 98. | జూన్ 13-2013 | కాలిముద్దీన్ సర్కార్ | మల్దా | సిపిఐ(ఎం) |
| 99. | జూన్ 14-2013 | భాస్కర్ మజుందార్ (53) | బిర్భూమ్ | సిపిఐ(ఎం) |
| 100. | జూన్ 21-2013 | డెపెసరన్ ఘోష్ (44) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 101. | జూన్ 21-2013 | అమర్‌ఘోష్ (44) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |
| 102. | జూన్ 25-2013 | రామ్‌జీభాన్ కర్మీ (65) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 103. | జూన్ 28-2013 | అక్బర్ ఆలీ (23) | మల్దాహ | సిపిఐ(ఎం) |
| 104. | జులై 1-2013 | అంకిరాంజన్ మండల్ | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 105. | జులై 2-2013 | ఎం.డి. సుల్తాన్ | ఉత్తర దీనజ్‌పూర్ | సిపిఐ(ఎం) |
| 106. | జులై 3-2013 | సైతుల్ సర్దార్ (37) | ముర్షిదాబాద్ | సిపిఐ(ఎం) |

| | | | | |
|---|---|---|---|---|
| 107. | జులై 4-2013 | ఎం.డి. ఎక్లక్ | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 108. | జులై 13-2013 | నాసిర్ మండల్ (32) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 109. | జులై 15-2013 | షేక్ అస్మత్ (40) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 110. | జులై 19-2013 | మదర్‌బాక్స్ మాలిక్ | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 111. | జులై 22-2013 | కబీరుద్దీన్ షేక్ | నోయిడా | సిపిఐ(ఎం) |
| 112. | జులై 22-2013 | ఆషీమ్ బగ్దీ (25) | బీర్భూమ్ | సిపిఐ(ఎం) |
| 113. | జులై 22-2013 | జమీరుద్దీన్ షేక్ (41) | బీర్భూమ్ | సిపిఐ(ఎం) |
| 114. | జులై 22-2013 | మంతుమండల్ (బిల్లల్) (35) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 115. | జులై 23-2013 | ఫతిక్ షేక్ (37) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 116. | జులై 24-2013 | హూమన్ మీర్ (32) | బీర్భూమ్ | సిపిఐ(ఎం) |
| 117. | జులై 25-2013 | అజీజ్ అహ్మద్ | ఉత్తర దీనజ్‌పూర్ | సిపిఐ(ఎం) |
| 118. | జులై 27-2013 | సెన్నాసి బిస్వాస్ | నోయిడా | సిపిఐ(ఎం) |
| 119. | జులై 30-2013 | మేర్చుర్ అహ్మద్ | మల్దాహ | సిపిఐ(ఎం) |
| 120. | ఆగస్టు 4-2013 | రఫికుల్ ఘజి (36) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 121. | ఆగస్టు 14-2013 | హితెన్ బెర్మా | కుక్ బెహర్ | సిపిఐ(ఎం) |
| 122. | ఆగస్టు 17-2013 | అజిజుల్ రహమాన్ (40) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 123. | ఆగస్టు 17-2013 | బకిబుల్ ముల్లాహ్ (12) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 124. | ఆగస్టు 22-2013 | లేలల్ మండల్ (39) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 125. | ఆగస్టు 30-2013 | టరికుల్ ఇస్లామ్ (23) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 126. | సెప్టెంబర్ 2-2013 | బాసుదేవ్ ఘోష్ (45) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 127. | సెప్టెంబర్ 5-2013 | గోపాల్ బిస్వేస్ | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 128. | సెప్టెంబర్ 5-2013 | ఎబి సిద్దుకుల్ ఇస్లామ్ ముల్లాహ్ | దక్షిణ 24 పరగణ | ఆర్ఎస్‌పిఎల్ |
| 129. | సెప్టెంబర్ 7-2013 | దిలీప్ సర్దార్ (26) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 130. | సెప్టెంబర్ 9-2013 | జహంగీర్ అల్లామ్ | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 131. | సెప్టెంబర్ 10-2013 | అస్మత్ షేక్ (48) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 132. | అక్టోబర్ 3-2013 | రంజిత్ మిస్త్రీ (27) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 133. | అక్టోబర్ 6-2013 | అసదుల్ షేక్ (42) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 134. | అక్టోబర్ 6-2013 | కార్తీక్ మండల్ (64) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 135. | అక్టోబర్ 6-2013 | వినోద్ బౌడీ | బంకురా | సిపిఐ(ఎం) |
| 136. | అక్టోబర్ 8-2013 | భారత్ నస్కార్ (76) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 137. | అక్టోబర్ 11-2013 | శివశంకర్ ఘోస్వాన్ (45) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 138. | అక్టోబర్ 29-2013 | సునీల్ కబీర్రాజు (52) | దక్షిణ దినాజ్‌పూర్ | సిపిఐ(ఎం) |
| 139. | నవంబర్ 2-2013 | బాబూఖాన్ (40) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 140. | నవంబర్ 3-2013 | కరీం ఘజీ (35) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 141. | నవంబర్ 22-2013 | రాజేంద్ర రాజక్ | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 142. | నవంబర్ 26-2013 | నజీర్ అహ్మద్ (55) | ఉత్తర దీనాజ్‌పూర్ | సిపిఐ(ఎం) |
| 143. | జనవరి 19-2014 | సైఫుద్దీన్ ముల్లాహ్ (25) | దక్షిణ 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 144. | జనవరి 26-2014 | జలాలుద్దీన్ షేక్ (50) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 145. | ఫిబ్రవరి 2-2014 | ఎం.డి. అజాద్ (28) | హౌరా | సిపిఐ(ఎం) |
| 146. | ఏప్రిల్ 10-2014 | సుషీల్ ముండే (26) | పర్బా మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 147. | ఏప్రిల్ 19-2014 | షేక్ హీరాలాల్ (40) | బీర్భూమ్ | సిపిఐ(ఎం) |

**సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం**

| | | | | |
|---|---|---|---|---|
| 148. | ఏప్రిల్ 26-2014 | ప్రహ్లాద్ రాయ్ (25) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 149. | ఏప్రిల్ 22-2014 | మోసెన్ ఆలీఖాన్ (35) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 150. | ఏప్రిల్ 29-2014 | ఉత్తమ్ దాలూయ్ (37) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 151. | మే 13-2014 | బెల్లాడి (58, స్త్రీ) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 152. | మే 16-2014 | ఖలాల్ మాలిక్ (48) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 153. | మే 21-2014 | అష్మిరాబేగం (33, స్త్రీ) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 154. | జూన్ 3-2014 | ఉజ్జల్ చందా (23) | బంకురా | సిపిఐ(ఎం) |
| 155. | జూన్ 6-2014 | అసిమ్ షేక్ (52) | దక్షిణ 24 పరగణ | ఆర్ఎస్పి |
| 156. | జూన్ 8-2014 | సైదుల్ గుయాన్ (38) | పశ్చిమ మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 157. | జూన్ 27-2014 | అబ్దుల్ హకీమ్ షేక్ (53) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 158. | జులై 8-2014 | గోపాల్ కోయిద్ | కుక్‌బెహర్ | సిపిఐ(ఎం) |
| 159. | ఆగస్టు 17-2014 | దిపాలిగిరి | పుర్బా మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 160. | సెప్టెంబర్ 1-2014 | హిమానీ బర్మాన్ (15) | జల్పయ్‌గురి | సిపిఐ(ఎం) |
| 161. | నవంబర్ 23-2014 | అపర్ణా బేగ్ (43) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 162. | డిసెంబర్ 1-2014 | హీరేంద్రనాథ్ ఘోష్ (70) | బిర్భూమ్ | సిపిఐ(ఎం) |
| 163. | ఫిబ్రవరి 22-2015 | కాజల్ (సుకుమార్) భట్టాచార్య (66) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 164. | మార్చి 24-2015 | మంగళ హింబ్రాన్ | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 165. | మార్చి 29-2015 | బాలయ్ మాలిక్ (65) | హౌరా | సిపిఐ(ఎం) |
| 166. | మే 1-2015 | ఫిరోజ్ డెకాడర్ (37) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 167. | జూన్ 4-2015 | హబీబుల్ షేక్ (38) | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 168. | జులై 25-2015 | ఆషిత్ నంది | హుగ్లీ | సిపిఐ(ఎం) |
| 169. | జులై 29-2015 | అబూబక్కర్ కాయల్ (35) | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 170. | ఆగస్టు 18-2015 | హీరాలాల్ బౌరి(కేక్ మజూర్) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 171. | డిసెంబర్ 1-2015 | రఫీక్ ముండల్ (38) | నోయిడా | సిపిఐ(ఎం) |
| 172. | ఫిబ్రవరి 11-2016 | స్వపన్ మాలిక్(50) (కేక్ మజూర్) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 173. | ఫిబ్రవరి 15-2015 | కమల్ షేక్ | బర్ధమాన్ | ఎస్ఎఫ్ఐ-సిపిఐ(ఎం) |
| 174. | ఏప్రిల్ 16-2016 | బిమల్ ఘాటి | దక్షిణ 24 పరగణ(ఎస్) | సిపిఐ(ఎం) |
| 175. | ఏప్రిల్ 20-2016 | నూరీ ఇస్లామ్ మిస్త్రీ | ఉత్తర 24 పరగణ | సిపిఐ(ఎం) |
| 176. | ఏప్రిల్ 21-2016 | తెహదుల్ ఇస్లాం | ముర్షీదాబాద్ | సిపిఐ(ఎం) |
| 177. | ఏప్రిల్ 22-2016 | ఫజిల్ హక్ | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 178. | ఏప్రిల్ 22-2016 | దుకిరామ్ డెల్ | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 179. | మే 17-2016 | నిర్మల్ మండల్ | పర్బా మిద్నాపూర్ | సిపిఐ(ఎం)సపోర్టర్ |
| 180. | జూన్ 7-2016 | అమిత్ ప్రధాన్ (32) (పోలింగ్ ఏజెంట్) | పర్బా మిద్నాపూర్ | సిపిఐ(ఎం) |
| 181. | జూన్ 15-2016 | రజకుల్ ఇస్లాం (55) | బర్ధమాన్ | సిపిఐ(ఎం) |
| 182. | జూన్ 15-2016 | అరుణ్ సర్దార్ (28) (కేక్ మజూర్) | బంకురా | సిపిఐ(ఎం) సపోర్టర్ |
| 183. | జులై 3-2016 | ఇబ్రహీం ఖాన్ (62) | హుగ్లీ | సిపిఐ(ఎం) |

సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం

సోకతప్తులైన రఫీకుల్ ఇస్లామ్ కుటుంబ సభ్యులు. చైతన్య వంతమైన సిపిఐఎం కార్యకర్త రఫీకుల్ ఎలక్షన్ ఫలితాలు వెలువడిన వెంటనే ఇంటి నుండి తిరిగి జిల్లా పరిషత్‌లోని తన ఉద్యోగానికి వెళ్ళుతున్న సందర్భంగా 14 జూన్ 2016న తృణమూల్ గుండాల దాడికి గురయ్యారు.



నానూర్ చెందిన కోకన్ షేక్ తల్లి.



షేక్ ఫజీహక్ దుఖీ రామ్ దళ్‌కి రెడ్ సెల్యూట్



**అసెంబ్లీ ఎన్నికల అనంతరం బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రతిపక్ష సిపిఐ(ఎం) ఇతర వామపక్ష పార్టీలు లక్ష్యంగా చేసుకొని గతంలో ఎన్నడూ లేనంతగా బరి తెగించిమరీ భౌతిక దాడులు సాగిస్తుంది. తృణమూల్ ముష్కర మూకల దాడుల్లో వామపక్ష ఫ్రంట్‌కు చెందిన 2000 మంది నాయకులు, సానుభూతిపరులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రుల పాలయ్యారు.**

**ప్రతిపక్షాన్ని భౌతికంగా తుడిచిపెట్టాలనే లక్ష్యంతో తృణమూల్ ఈ దాడులకు తెగబడుతుంది.**

పై నుండి ఎడమవైపు నుండి

దక్షిణ 24 పరగణాల జిల్లా, భాన్‌గర్ ఫిర్కా కతాలియా గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) కార్యకర్త సఫీద్ అలా మొల్లా మీద ఏప్రిల్ 15న ఇనుపరాడ్‌లతో దాడిచేశారు. పరిస్థితి



ఆందోళనకరంగా ఉండడంతో నేషనల్ మెడికల్ కాలేజీకి పంపి చికిత్స చేస్తున్నారు.

సిపిఐ(ఎం) జిల్ల కార్యదర్శివర్గ సభ్యులు, మాజీమంత్రి అయిన బంకిం ఘోష్ అతని సహచరులమీద ఏప్రిల్ 22న నాడియాజిల్లాలోని పరీన్‌ఘాట్‌లో జరిగిన దాడిలో గాయపడిన కార్యకర్త.

జూన్ 12న తృణమూల్ గూండాలు చేసిన దాడిలో గాయపడిన సిపిఐ(ఎం) శాసనసభ్యులు మోహిసిన్ అలీ, బాగా బంగ్లా నియోజకవర్గం.

పశ్చిమ మిడ్నాపూర్‌లో జూన్ 1న తృణమూల్ గూండాల దాడిలో గాయపడిన సోమనాథ్ మహాసాత్రో.

**పోలీసులు అయితే ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. లేకుంటే తృణమూల్ గూండాలతో కుమ్మక్కయి వ్యవహరిస్తున్నారు. మమత ప్రభుత్వ ప్రేరేపిత ఈ హింస రాష్ట్రం నలుచెరగులా కొనసాగుతుంది. దాడులకు పాల్పడినవారమెవరో గుర్తించినా అరెస్టులు చెయ్యడం లేదు. పైపెచ్చు తప్పుడు కేసులు బనాయించి ఇప్పటిదాకా 125 మంది వామపక్ష ఫ్రంట్ నాయకులని, కార్యకర్తలని అరెస్టుచేశారు.**



కిషన్‌గంజ్ స్థానిక తృణమూల్ నాయకుడు బాబునోనా ఘోష్ వదిహేనువంది గూండాలను వెంట వేసుకొని ఏప్రిల్ 5న అదే నియోజకవర్గ సిపిఐ (ఎం) అభ్యర్థి మృణాల్ బిశ్వాస్ (22) మీద దాడికి తెగబడ్డారు.



తృణమూల్ గూండాల దాడిలో గాయపడిన సిపిఐ(ఎం) మద్దతుదారుడు షేక్ సాను అలీని ఆసుపత్రిలో పరామర్శిస్తున్న సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి సూర్యకాంత్ మిశ్రా

సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం



బర్ధమన్ జిల్లా, జమూరియాలో సిపిఐ(ఎం) పోలింగ్ ఏజెంట్ జీవన్ రుయిదాస్ మీద తృణమూల్ గూండాలు దాడి చేశారు. ప్రాథమిక చికిత్స అనంతరం తిరిగి ఆ కామ్రేడ్ పోలింగ్ ఏజెంట్‌గా తన విధులు కొనసాగించాడు.



మే 24న హౌరా జిల్లాలోని బగ్నాన్‌కు చెందిన సిపిఐ(ఎం) కార్యకర్త సమీర్ మైతి(49) మీద తృణమూల్ గూండాలు అతి కిరాతకంగా దాడిచేశారు. అదే గూండాల గుంపు ఉత్తర జగదీష్‌పూర్ పార్టీ ఆఫీసుమీద పడి ఆఫీసును ధ్వంసం చేసింది.



డమ్‌డమ్ పూర్వసింధి సిపిఐ(ఎం) జోనల్ కమిటీ సభ్యుడు బిప్లవ్ గుహ (బాబ్లా) మీద జూన్ 9న తృణమూల్ గూండాలు దాడిచేశారు.



పశ్చిమ మెదినిపూర్‌లోని ధ్యాన్‌భరాజంబోనికి చెందిన సిపిఐ(ఎం) కార్యకర్తల మంచీరామ్ ఛందామీద మే 24న తృణమూల్ గూండాలు దాడిచేశారు.



నారాయణ్‌ఘర్‌కు చెందిన సిపిఐ(ఎం) స్థానిక కమిటీ సభ్యుడు శంభుమండి మీద మే 21న తృణమూల్ గూండాలు దాడిచేశారు.



తృణమూల్ గూండాల దాడికి గురయిన రాహుల్ తంగ్రా

**కేశ్‌పూర్‌కు చెందిన గిరిజన కామ్రేడ్ బినయ్‌మండిని తృణమూల్ గూండాలు ఇంటి దగ్గర నుండి అపహరించుకుపోయారు. ఈ నాటివరకు అతని జాడ తెలియలేదు.**

# పార్టీ ఆఫీసులమీద దాడులు

వామపక్ష సంఘటనకు చెందిన పార్టీ ఆఫీసులు, కార్మికసంఘాల ఆఫీసులమీద దాడులు చెయ్యడం ద్వారా రాజకీయ, ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను నిలవరించడమే ప్రత్యేక లక్ష్యంగా పెట్టుకుంది తృణమూల్ కాంగ్రెస్.

సిపిఐ(ఎం)కు చెందిన **646** ఆఫీసులు ఫ్రంట్‌లోని ఇతర పార్టీలకు చెందిన **14** ఆఫీసులు, కాంగ్రెస్‌పార్టీకి చెందిన మరో **14** ఆఫీసులమీద దాడులు చేసి లూటీలకు పాల్పడ్డారు. దగ్ధంచేశారు. కార్మిక, ప్రజాసంఘాలకు చెందిన మరో **131** ఆఫీసులను కూడా ఇలాగే దుంపనాశనం చేశారు.















1) మే 19న తృణమూల్ గూండాలు ధ్వంసం చేసిన బర్ద్వాన్ యూనివర్శిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసు

2) మే 20న సిపిఐ(ఎం) పార్టీ పానిహటి స్థానిక ఆఫీసుమీదపడి దాడిచేసి అగ్నికి ఆహుతి చేశారు.

3) హౌరాలోని దక్షిణమజు సిపిఐ(ఎం) ఆఫీసుకి నిప్పుపెట్టిన తృణమూల్ అరాచక శక్తులు బాంబులు, కత్తులు, తుపాకులు, లాఠీలు, గొడ్డళ్ళు, ఇటుకలు, కొన్నిచోట్ల పెట్రోల్, కిరోసిన్‌తో తడిపిన దివిటీలు చేతపట్టి తృణమూల్ గూండాలు పార్టీ ఆఫీసులు, పార్టీ సానుభూతిపరుల ఇళ్ళు, షాపులమీద యధేచ్ఛగా దాడులకు తెగబడుతున్నాయి. అది గ్రామీణ ప్రాంతం అవనీండి, పట్టణ ప్రాంతం అవనీండి ఈ అరాచక శక్తులు విచ్ఛలవిడిగా వ్యవహరిస్తున్నాయి.

4) అదే మే 20న సెంట్రల్ హౌరాలోని 36వ వార్డులోని సిపిఐ(ఎం) ఆఫీసుమీద పడి తృణమూల్ గూండాల గుంపు చేసిన అరాచకం. అక్కడనుండి 'షహీద్ బేడి' మీదపడి లూటీ చేశారు.

# మహిళలపై హేయమైన దాడులు

తృణమూల్ గూండాలు నీచత్వానికి పరాకాష్ట. ఏమిటంటే వామపక్ష సంఘటనకు సానుభూతిపరులైన ఎనిమిదిమంది మహిళలపై బలాత్కారానికి పాల్పడడం. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా దాడులకు దిగి అరెస్టయిన తృణమూల్ నేరగాళ్ళను గుర్తించి చట్టానికి పట్టించినందుకుగాను ఆ కేసులు ఉపసంహరించుకోకపోతే తిరిగి దాడులను చేస్తామని హెచ్చరించి మరీ ఇద్దరు మహిళలపై దాడి చేసి, 5 గురిని బలాత్కరించారు. ఈ ఎన్నికల సందర్భంగా బాలి, దక్షిణ హౌరా, బగ్నాన్, ఉదయ నారాయణపూర్, జగతావల్లభపూర్, జాదవ్‌పూర్, కక్‌ద్వీపం, బేల్‌పుకుర్ (కుల్పి), ఉస్గి, ఘట్టాల్, చంద్రకోన, జంబోని, నందిగ్రామ్, హల్దియా, దేశ్‌ప్రాణ్, జమూరియా, పండబేళ్వర్, కేతుగ్రామ్, బుర్ద్వాన్, బెహ్లాపూర్వ, ఎంటల్లీ, బాలీగంజ్, బేలియా, ఘటా, కాశిపూర్, ధకూరియా, బేహలాపశ్చిమ్, కస్బా, ఉత్తర కలకత్తా ప్రాంతాలలో మొత్తం 140 మంది వామపక్ష ఫ్రంట్ మద్దతుదారులయిన మహిళలపై తృణమూల్ గూండాలు భౌతిక దాడులకు తెగబడ్డారు.



సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం



ఉత్తర 24 పరగణాల జిల్లాలోని దోహారైపోతా గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) కార్యకర్త భార్య అయిన అర్పితామండల్‌మీద ఏప్రిల్ 5న తృణమూల్ గూండాలు దాడిచేశారు. గ్రామస్తులు ఆమెను కాపాడి ఆసుపత్రికి తరలించారు. గర్భవతి అయిన ఆమె ఆ దాడులలో గర్భస్థ శిశువును కోల్పోయింది. ఇప్పటికీ ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.



జాయ్‌పూర్ గ్రామానికి చెందిన రహిమా బీబై మరో మహిళలపై ఏప్రిల్ 12న తృణమూల్ గూండాలు దాడిచేశారు. వారికి బిష్ణుపూర్, బింకూరా ఆసుపత్రులలో చికిత్స జరుగుతుంది.





మే 27న అశుతోష్ కాలేజీ విద్యార్థిని ఎస్ఎఫ్ఐ కార్యకర్త అయిన అతుపర్ణారాయ్‌మీద తృణమూల్ విద్యార్థి సంఘ సభ్యులు దాడిచేశారు. 'నన్నెందుకు కొడుతున్నారు' అన్న ఆమె ప్రశ్నకు 'నువ్వు ఎస్ఎఫ్ఐలో పనిచేస్తున్నావ్ అదే నీ నేరం' అని వాళ్ళ సమాధానం.

సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం

తూర్పు మిడ్నాపూర్ జిల్లాలోని పఘ్మారాకు చెందిన మెహర్ జాన్ బీబీమీద తృణమూల్ గూండాలు జూన్ 17న, 19న రెండుసార్లుగా దాడిచేశారు. అసెంబ్లీ ఎన్నికలలో సిపిఐ(ఎం) తరపున పోలింగ్ ఏజెంట్‌గా పనిచెయ్యడమే ఆమె నేరం. జూన్ 17న ఆమె ఇంటిమీదపడి భౌతికంగా దాడిచేసిందే గాక ఇల్లంతా ధ్వంసంచేసి ఆమె దాచుకున్న 20,000 రూపాయలు దోచుకుపోయారు. తిరిగి 19న మరోసారి దాడిచేసి ఆమె ఎడమచేయి విరిగేలా కొట్టారు.





2016 మే 21న తృణమూల్ గూండాల దాడిలో గాయపడిన సిపిఐ(ఎం) మద్దతుదారు ఆరతి బెనర్జీ



బీర్భం జిల్లాలోని మయూరేశ్వర్‌కు చెందిన సిపిఐ(ఎం) సానుభూతిపరులు చినా, పూర్ణిమా ఘోష్‌లమీద తృణమూల్ గూండాలు చేసిన దాడుల మూలంగా ఆసుపత్రి పాలయ్యారు.

**కేశపూర్‌కు చెందిన గిరిజన మహిళలు మాలతి హస్పద, కబామండీలపై తృణమూల్ గూండాల దాడిమూలంగా తీవ్ర గాయాలపాలై వారు ఆసుపత్రి పాలయ్యారు.**

# జీవనాధారాన్ని దెబ్బతీసే లక్ష్యంతో కొనసాగుతున్న హింసాత్మక దాడులు

వామపక్ష అభిమానులుగా ఉన్న దళిత, మైనార్టీ ఆదివాసీలైన వ్యవసాయ కార్మికులు, పేద రైతు కుటుంబాలు తృణమూల్ దాడుల మూలంగా తీవ్రమైన కష్టాలు, నష్టాల పాలవుతున్నారు. ఇందులో కొంతమంది అంతకుముందు జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా దాడులకు గురయినవారు ఉన్నారు. మరికొంతమంది తమ ఇళ్ళనుండి వెళ్లగొట్టబడినవారూ ఉన్నారు. **2016** శాసనసభ ఎన్నికల సందర్భంగా మరోసారి వీరిమీద దాడిచేసి ఇళ్ళు వదిలిపోయేలా చేశారు. ఎన్నికల సందర్భంగా జరిగిన ఈ దాడుల్లో మొత్తం **10,254** మంది వామపక్ష మద్దతుదార్లు వాళ్ళ వాళ్ళ ఇళ్ళనుండి పారద్రోలబడ్డారు.

వామపక్ష మద్దతుదారులమీద తృణమూల్ మూకలు అనేకచోట్ల జుర్మానాలు విధించడం, వసూలు చెయ్యడం కొనసాగింది. ఇళ్ళల్లో ఉండడానికి, తమవైన సొంత భూములను దున్నుకోవడానికి వామపక్ష అభిమానులు, ఓటర్లు తృణమూల్ రాజకీయ గూండాలకు సొమ్ములు ముట్టజెప్పాల్సి వచ్చింది. ఈ రకంగా వారు **1.8** కోట్ల రూపాయలు వసూలు చేశారు.

వివిధ జిల్లాల్లో ఉన్న పట్టా రైతులు, కౌలు రైతులను వాళ్ళు భూముల్లోకి దిగనీయలేదు. **300** ఎకరాల భూమిని వాళ్ళ నుండి లాక్కొన్నారు. వామపక్ష సంఘటన మద్దతుదారులైన వారు నడుపుకుంటున్న చిల్లర దుకాణాలను బలవంతంగా మూత పెట్టించారు. రిక్షావాళ్ళను స్టాండ్‌లలో బళ్ళు నిలుపుకోనీయకుండా చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల ఉద్యోగాలు ఊడబీకారు. పేదల బ్రతుకుల మీద దారుణమైన దెబ్బకొట్టారు.

# ఊళ్ళకు ఊళ్ళే తగలబెట్టేశారు



**ఎన్నికల అనంతరం లభించిన పోలింగ్ వివరాలు ఆధారంగా చేసుకొని వామపక్ష ఫ్రంట్‌కి అనుకూలంగా, తృణమూల్‌కు వ్యతిరేకంగా ఓటింగ్ జరిగిన ప్రాంతాలన్నింటా తృణమూల్ అరాచక మూకలు దాడులకు తెగబడ్డాయి. దాదాపు 70 గ్రామాల మీదపడి దాడులకు దిగి, ఊళ్ళను తగులబెట్టారు. బషిర్‌హాట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక ఊరినయితే కాల్చి బూడిద చేశారు.**

2016 జూన్ 1న ఉత్తర 24 పరగణాల జిల్లాల్లోని బషీర్ హట్ గ్రామంలో గెలుపొందిన సిపిఐ(ఎం) శాసనసభ్యుడు 'రఫీకుల్ ఇస్లాం' పానిగోబ్రా గ్రామంలో 'గ్రామసభ' నడపాలని నిర్ణయిస్తే ఆ సభకు గ్రామస్తులు ఎవరూ హాజరుకావొద్దని ఓడిన తృణమూల్ అభ్యర్థి అతని గూండాలు హుకుం జారీచేశారు. ఈ బెదిరింపులు లెక్కచెయ్యకుండా గ్రామసభకు హాజరైన జనంమీద 500 మంది తృణమూల్ గూండాల గుంపు గ్రామస్తులమీద దాడిచేసింది. అడ్డువచ్చిన పోలీసులను చితకబాదారు. ఈ దాడికి కొనసాగింపుగా స్వరూప్‌నగర్ మార్కెట్, ధన్‌కురియా ప్రాంతాలలోని వామపక్ష మద్దతుదారుల షాపుల మీద పడి ధ్వంసం చేశారు.



సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం



మార్చి 20న బీర్భం జిల్లా లవ్‌పూర్ తాలూక తిభా గ్రామం మీదపడి తృణమూల్ గూండాలు సిపిఐ (ఎం) మద్దతుదారుల ఇళ్ళను ధ్వంసం చేశారు.



జూన్ 28న పశ్చిమ మిద్నాపూర్ జిల్లా దతాన్-2 ఏరియాలోని పురుందా ఆదివాసీ గ్రామం మీదపడి తృణమూల్ గూండాలు 13 మంది ఆదివాసీల ఇళ్ళు తగులబెట్టారు. పోలీసులు ఇప్పటిదాకా దోషులమీద ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.





రాజ్‌బేరుయం గ్రామంలో 24 రోజులపాటు సహాయ పునరావాస శిబిరంలో గడిపిన 250 మంది గ్రామస్తులు ప్రజాసంఘాల సహకారంతో తిరిగి వాళ్ళు ఊరిలో (పనిగోబ్రా) అడుగుపెట్టారు. అయితే గ్రామం సర్వనాశనమై బతికేందుకు ఎలాంటి ఆధారము లేకుండా గడుపుతున్నారు.

---

తృణమూల్ అరాచక శక్తుల దాడుల మూలంగా ఇళ్ళనుండి వెళ్ళగొట్టబడిన కామ్రేడ్స్‌కు కూచ్‌బిహార్ జిల్లా కమిటీ ఆఫీసులో తాత్కాలిక సహాయ శిబిరం నిర్వహించారు.



# ప్రతిఘటన

ప్రజాస్వామిక హక్కులమీదా, కనీస రాజకీయ కార్యకలాపాలమీద మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో తృణమూల్ అరాచక శక్తులు దాడులు చేస్తూ వామపక్ష కార్యకర్తలు, సానుభూతిపరులకు బతుకు తెరువు కూడా లేకుండా ఫాసిస్టు తరహాలో వ్యవహరిస్తున్నాయి. అయినప్పటికీ మొక్కవోని వామపక్ష శ్రేణులు రాష్ట్రమంతటా ఈ అరాచకాన్ని ప్రతిఘటిస్తున్నాయి. రాష్ట్ర రాజధాని నగరం సహా పలు ప్రాంతాలు, గ్రామాలలో చిన్నా, పెద్దా అనేక నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి.



2016 మే - జులై నెలల మధ్యకాలంలో బెంగాల్ ప్రజల ప్రజాస్వామిక హక్కులమీద జరుగుతున్న పాశవిక దాడులను ఛాయాచిత్ర సహితంగా దేశ ప్రజానీకం దృష్టికి తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో ఈ చిరు పొత్తాన్ని ప్రచురిస్తున్నాం.

బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
ప్రజా పోరాటానికి అండగా నిలవండి

ప్రభుత్వ దన్నుతో కొనసాగుతున్న ఈ హింస, అణచివేతలను ధైర్యంగా, సాహసంగా ఎదుర్కొంటున్న బెంగాల్ కామ్రేడ్స్‌కు వీలయినన్ని విధాలా మీరు సంఘీభావంగా నిలవండి. ఎర్రజెండా వినువీధిన ఎగిరేందుకు సహకరించండి.

అమర వీరులకు జోహార్లు
బెంగాల్ సిపిఐ (ఎం) క్యాడర్లు
కార్యకర్తలు, సానుభూతిపరులకు
అరుణారుణ వందనాలు

## *సాహసికుడా, బెంగాల్ కామ్రేడా మీకు అండగా మేం ఉంటాం*

వెల రూ. *5/-*

*27-13-3, సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ కార్యాలయం, ఆకుల వారి వీధి, గవర్నర్‌పేట*
*విజయవాడ - 2, ఫోన్ నెం. 0866 2577202*

ముద్రణ : ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ